



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 23-03-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 155 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# 2023 ఖరీఫ్ నాటికి పోలవరం పూర్తి

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



అమరావతి: 2023 ఖరీఫ్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం జగన్ అన్నారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ సీడబ్ల్యూసీ నుండి డిజైన్లు వస్తే ప్రాజెక్టు నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేసేస్తామన్నారు. ఈ ప్రాజెక్టును వైఎస్ఆర్ ప్రారంభించారని, ఆయన కొడుగ్గా తానే పూర్తిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. సభ్యులు అడిగినట్టు పోలవరం వద్ద వైఎస్ఆర్ విగ్రహం పెడతామని, ప్రాజెక్టును ఆయనకు డెడికేట్ చేస్తామని జగన్ ప్రకటించారు.

పోలవరంపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం అన్నారు. పోలవరానికి చంద్రబాబు పనులే శాపంగా మారాయన్నారు. స్పిల్‌వే నిర్మాణంలో చంద్రబాబు తప్పులు చేశారని ఆరోపించారు. పోలవరం పూర్తవుతుంటే చంద్రబాబుకు కడుపుమంటగా ఉందని, గతంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ జోలికి చంద్రబాబు వెళ్లలేదని విమర్శించారు. డిజైన్ ప్రకారం నదిని కుడివైపునకు మళ్లించాలని, అప్పర్, డౌన్ కాఫర్ డ్యాం నిర్మాణ పనుల్లో కొంత వదిలేశారని, దీనివల్ల చాలా నష్టం జరిగిందని జగన్ ఆరోపించారు. వరదల వల్ల 10-25 లక్షల క్యూసెక్కుల నీరు చేరిందని, వరద ఉధృతికి డయాఫ్రాం వాల్ బాగా దెబ్బతిన్నదని, దీన్ని సరిచేయడానికి రెండేళ్లగా నిపుణులు ప్రయత్నిస్తున్నారని, ఇదేనా చంద్రబాబు విజయం అని సీఎం జగన్ ప్రశ్నించారు. పోలవరం ఎత్తు ఒక్క ఇంచ్ కూడా తగ్గదని సీఎం జగన్ ప్రకటించారు. జాతీయ ప్రాజెక్టైనా పోలవరం విషయంలో.. కేంద్రంతో ఇన్నిసార్లు మాట్లాడడానికి కారణం చంద్రబాబేనన్నారు. చంద్రబాబు కమీషన్ల కోసం ప్రత్యేక హెూదా తాకట్టు పెట్టి.. ప్రాజెక్ట్‌ను తన చేతుల్లోకి తీసుకున్నారని విమర్శించారు. 2017 వరకూ పోలవరం పనులను చంద్రబాబు గాలికొదిలేశారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ గురించి చంద్రబాబుకు ఏమైనా తెలుసా అని ప్రశ్నించారు. 2013-14 రేట్ల ప్రకారం చంద్రబాబు ఎలా ఒప్పుకున్నారని నిలదీశారు. పోలవరం చూపించడానికి వందకోట్లు ఖర్చు చేశారని, అందుకే చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.

**చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారు: సీఎం జగన్**

పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే పూర్తి చేయకుండానే కాఫర్ డ్యామ్ కట్టారని, మధ్యలో మూడు పెద్ద ఖాళీలు వదిలి పెట్టారని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రగతిపై స్వల్ప కాలిక చర్చలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆర్థిక నష్టంతో పాటు నిర్మాణంలో విపరీతమైన జాప్యం జరిగిందని తెలిపారు. దిగువ కాపర్‌డ్యామ్‌కు కూడా భారీ నష్టం వాటిల్లిందని, పునాదిపైన, లోపల కలిపి 35.6 మీటర్ల మేర గుంట ఏర్పడిందని తెలిపారు. చంద్రబాబు తప్పిదాలతోనే పోలవరానికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం జగన్ అన్నారు. వక్రీకరణ, అబద్ధాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను విజనరి అని చెప్పుకునే చంద్రబాబు వల్లే ప్రాజెక్టుకు కష్టాలు వచ్చాయని



తెలిపారు. కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టును తన చేతుల్లోకి తీసుకున్నారు. 2013-2014 అంచనాల ప్రకారమే ప్రాజెక్టు కడతామని చెప్పారని అన్నారు. దీనిపై ప్రశ్నిస్తే అప్పట్లో అసెంబ్లీలో తమ గొంతు నొక్కారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కాదు.. చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారని తెలిపారు. చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో కూడా చంద్రబాబుకు ఓటమి తప్పదని అన్నారు.

ప్రత్యేక హెూదాను తాకుట్టుపెట్టి పోలవరం ప్రాజెక్టును తీసుకున్నారని చెప్పారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నామని చంద్రబాబుకు ఎవరు చెప్పారు. అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై ఎల్లో

తరువాయి 2లో..

# సీఎం జగన్ తో ఎంపీపీ మురళీధర్ భేటీ

- నరసన్నపేట మండల అభివృద్ధి కి సహకరించాలని వినతి
- సానుకూలంగా స్పందించిన సీఎం జగన్, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ



అమరావతి (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం లోని నరసన్నపేట మండల అభివృద్ధి కి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్ కోరారు. మంగళవారం ఏపీ అసెంబ్లీ ముగింపు అనంతరం ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్, యువనాయకుడు, పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య (చిన్నబాబు) ఆధ్వర్యంలో సీఎం జగన్ ను ఎంపీపీ మురళీధర్, పొందర మరియు కురాకులా ఛైర్మెన్ రాజాపు అప్పన్న, సుడా ఛైర్మెన్ కె సీ హెచ్ బీ గుప్త మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో వీరిని చూసిన వెంటనే సీఎం జగన్ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మురళీధర్ సీఎం జగన్ తో మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కొత్త వరవడిని సృష్టించిందని పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నా డిప్యూటీ సీఎం కృష్ణదాసు కు కృతజ్ఞతలు తెలియజేశారు. నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కోరికను విన్న సీఎం జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కలయిక లో శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ పిరియ విజయమ్మ సాయిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ సిటీల చైర్మన్లు రాజీనామా









అమరావతి: స్మార్ట్ సిటీల నామినేటెడ్ ఛైర్మన్ల విషయంలో కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తిరుపతి, ఏలూరు, విశాఖ, కాకినాడ స్మార్ట్ సిటీల చైర్మన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. విశాఖ స్మార్ట్ సిటీ ఛైర్మన్ జి.వెంకటేశ్వర రావు, కాకినాడ స్మార్ట్ సిటీ చైర్మన్ ఏ.రాజు బాబు, ఏలూరు స్మార్ట్ సిటీ ఛైర్ పర్సన్ బి.అఖిల, తిరుపతి స్మార్ట్ సిటీ ఛైర్ పర్సన్ ఎన్. పద్మజలు తమ పదవులకు రాజీనామా చేశారు. సాంకేతికంగా

తరువాయి 2లో..

# గృహనిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : గృహనిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. పేదలందరికీ సొంతఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో పేదలందరికీ ఇళ్లు పథకం ప్రారంభించారన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఈ విషయం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు, ఒ.టి.ఎస్ ప్రక్రియ,

తరువాయి 2లో..

### లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణకు

# వైకాపా వ్యతిరేకం

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో 125 మంది ఎంపీల సంతకాలు వైసీపీ సేకరించింది



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు, లాభర్జనకు అవకాశం ఉన్న సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న వివిధ పార్టీల ఎంపీల సంతకాలు సేకరించామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ముందు వైసిపి ఒక సదస్సును ఏర్పాటు చేసి కార్మిక సంఘాలకు మెమోరాండం అందజేస్తుంది. త్వరలో ప్రధానికి ప్రయివేటికరణకు వ్యతిరేకంగా మెమోరాండం ను సమర్పిస్తాం. ఆర్ఐఎన్ఎల్ నష్టాల నుంచి లాభల్లోకి వచ్చింది. ఆర్ఐఎన్ ఎల్ నష్టాల్లో ఉందంటే ప్రజలను తప్పుదోవ పట్టించినట్లేనని పేర్కొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేము సేకరించిన సంతకాల్లో టిడిపి ఎంపీ మా లెటర్ హెడ్ పై సంతకం చేయలేదు.. ఖాళీ పేపర్ పై సంతకం చేస్తా అన్నారు. ఏపీలో పెండింగ్ లో ఉన్న పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల గురించి రైల్వే మంత్రితో మాట్లాడాం. 4200 కోట్ల రైల్వే

తరువాయి 2లో..



# విద్య ఉల్లాసాన్ని ఇవ్వాలి



ములగాడ : (విజయభాను న్యూస్) : విద్య ఉపాధిని, చైతన్యాన్ని కలిగించడంతో పాటు ఉల్లాసాన్ని కూడా కలిగించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులను విహార యాత్రకు తీసుకు వెళుతూ- విద్యార్థి దశలో గడిపిన మధుర క్షణాలు, స్నేహాలు జీవితాంతం గుర్తుంటాయి అని అందుకే ప్రతి కళాశాల విహార యాత్రలు విధిగా చేపట్టాలని ఆమె అన్నారు. అనంతరం 120 మంది విద్యార్థినులను మధురవాడ లోని శిల్పారామం కు, వుడా పార్కు కు, విశాఖ మ్యూజియంకు, బీచ్ రోడ్ కు తీసుకెళ్లారు. ఈ యాత్రకు అధ్యాపకులు వై. అనసూయదేవి, శ్రీ బి.పి.రాజు, సలోమి,అబీదా, సిస్టర్ మిరియం నాయకత్వం వహించారు. రెండు ప్రత్యేక బస్సుల్లో అంతా విహార యాత్రకు వెళ్లారు. ఈ యాత్ర తమ జీవితంలో మరువలేనిది అని విద్యార్థినులు పేర్కొన్నారు. వీరందరినీ కళాశాల ప్రిన్సిపాల్స్ సిస్టర్ ప్రేమ, సిస్టర్ జానీస్ అభినందించారు.

## ఉత్తర నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన - కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు, సాడీ పద్మ రెడ్డి, ,తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గం వైకాపా కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్కాప్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ని ఇటీవల బదిలీపై జీవీఎంసీ జోన్-5 కి వచ్చిన ఏసీపీ అరుణ వల్లి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందచేశారు.*

## రైతుకు ఉపయోగపడే విధానాలను రూపొందించండి

### జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత

శ్రీకాకుళం : రైతులకు ఉపయోగపడే విధానాలను రూపొందించాలి అని జాయింట్ కలెక్టర్ ఎం.విజయసునిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా స్థాయి మోనిటరింగ్ కమిటీ 4వ సమావేశం నిర్వహించారు. ముందుగా నాబార్డ్ డిడిఎం మిళింద్ చౌషాల్కర్ 2021, డిసెంబర్ 16న చేపట్టిన జిల్లా స్థాయి మోనిటరింగ్ కమిటీ 3వ సమావేశం సంబంధించిన అంశాలపై చేపట్టిన పనులను వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో అమలు చేయబోయే విధానాలు అంతిమంగా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని పేర్కొన్నారు. చిక్కోలు ఉద్యాన యాప్ పై అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ రైతు ఉత్పత్తిదారుల కంపెనీల ద్వారా దళారీల ప్రమేయం లేకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఎఫ్.పి. ఓ లు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి రైతులకు మెలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్ట్స్ ఎన్.జి.ఓ డైరెక్టర్ ఎన్.సన్యాసిరావు రైతు ఉత్పత్తి దారుల కంపెనీలు చేపట్టిన, చేపడుతున్న పనులు వివరించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీధర్, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు, పంచాయతీ రాజ్, ఏ.పి.ఎస్, ఐ.డి.సి, పశుసంవర్ధక, ఉద్యాన,ఏ.పి. ఎం.ఐ.పి, ఆర్.అండ్.బి తదితర శాఖల అధికారులు సిబ్బంది, మన్యం సహజ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ బి. శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## 91, 92 వార్డులలో జీవిఎంసి కమిషనర్ విస్తృత పర్యటన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 8వ జోన్, 91, 92వ వార్డుల పరిధిలోని గోపాలపట్నం, ఎస్.సి. కోలని, వెంకటాపురం తదితర ప్రాంతాలలో కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ విస్తృతంగా మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ రెండు వార్డులలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని, స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మొదటి ర్యాంకే లక్ష్యంగా పని చేయాలని, అందుకు ఆర్.డబ్ల్యూ.ఎస్., ఎన్జీఓస్, స్వచ్ఛంద సంస్థలుతో కలసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రాణాంతకమైన ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాలని, దుకాణాదారులు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ అమ్మకానికి స్వస్తి పలికాలని, నిషేధిత ప్లాస్టిక్ ను దుకాణాలలో కనిపిస్తే భారీ జరిమానా వసూలు చేస్తామని దుకాణదారులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయరాదని, తడి-పొడి చెత్త వేరు చేసి తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. ప్రతి దుకాణం ముందు వేరు వేరు రంగుల డబ్బాలు ఉన్నాయని ఆలా కాకుండా పచ్చ, నీలం, ఎరుపు రంగులు గల మూడు డబ్బాలు విధిగా ఉండేలా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా స్కూలు విద్యార్థులు వీధి నాటకం, గ్రామ ప్రజలు కోలాటం ఆడి గ్రామ పరిశుభ్రతకు పాటు పడతామని సందేశాత్మకంగా ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వెంకటాపురం రామాలయం గుడి వద్ద మొక్కను నాటారు. నిబద్ధతతో పని చేస్తున్న రెండు వార్డులలోని నలుగురు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. సంపూర్ణ గృహ హక్కు పథకంలో భాగంగా వన్ టైం సెటిల్మెంట్ ద్వారా డబ్బులు చెల్లించిన వారికి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. జోనల్ ఆఫీసులో ఇంటి పట్టాల పంపిణీ కొరకు పట్టాలను సిద్ధం చెయు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా 91, 92వా వార్డు ప్రజలు, కార్పొరేటర్లు, ఆఫీసు సిబ్బంది అందరూ పెద్ద ఎత్తున ఎంతో చక్కగా పనిచేస్తూ, ప్రజలందరికి స్వచ్ఛ సర్వేక్షణ్ గూర్చి అవగాహన కల్పిస్తున్నందున వారికి కమిషనర్ అభినందించారు. ఆయా వార్డులలో ఉన్న స్థానిక సమస్యలతో కార్పొరేటర్, స్థానికులు వివరించారని, వాటిలో ముఖ్యంగా 91వ వార్డులో త్రాగు నీటి పైపు లైన్ల కొరకు తీసిన గొయ్యిలను పూడ్చాలని, స్మశాన వాటికకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని,

పాత గోపాలపట్నం 100 అడుగుల రోడ్డు ఉండేవని, ఆ రోడ్డులో 30 అడుగుల రోడ్డు ఆక్రమణలతో నిండిపోయి ఉన్నాయని, ఆక్రమణలు తొలగించాలని, పింఛనులు త్వరితగతిన మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్.సి. కోలనీలో రైల్వే లైను ప్రక్క నుండి కొత్త రహదారి నిర్మించాలని, వెంకటాపురంలో గుడికి వెళ్ళే రహదారి ఆధునీకరించాలని, వార్డులో చాల చోట్లు కాలువలు, గెడ్డలు,

రోడ్లు శిధిలావస్థలో ఉన్నందున వాటికి మరమత్తులు చేపట్టాలని తెలిపారని, వాటన్నింటిని పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో వార్డు కార్పొరేటర్ కె. జ్యోత్స్న, కో-ఆప్షన్

మెంబర్ బెహరా భాస్కర రావు, సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎస్.ఇ. రాజ రావు, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, ఎసిపి ఐ.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, ఎఎంఓహెచ్ డాక్టర్ త్రినాద్, డి.ఇ.ఇ., ఎ.ఇ., శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ టెక్నాలజి - ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఉచిత వైద్య శిబిరం




గాజువాక : (విజయభాను న్యూస్ ): దువ్వాడ విజ్ఞాన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ సూటికల్ టెక్నాలజీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ నిర్వహించు ఏడు రోజుల సేవా పథకంలో భాగంగా మంగళవారం రెండవ రోజు ఎ ప్లస్ హాస్పిటల్స్, శ్రీ తేజ దంత వైద్యశాల సంయుక్తంగా కాలేజీ లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ లో ఉచిత వైద్య, దంత వైద్య శిబిరం సత్తి నాని పాలెం నందు నిర్వహించారు. గ్రామస్తులకు బ్లడ్ గ్రూపింగ్, హెచ్ బి, షుగర్,బి ఎఫ్ ఐ, రక్తపోటు పరిక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సునూరుగా 200 మంది గ్రామస్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీని నాసరావు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి ఎ ప్లస్ హాస్పటల్స్ కూర్గన్న పాలెం వైద్యులు డా. చైతన్య వర్మ, తేజశ్రీ దంత వైద్యశాల పెదనరవ వైద్యులు డా.తేజ శ్రీ ఉపాధ్యాయులు, 60 మంది ఎన్ ఎస్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## 2023 ఖరీఫ్ నాటికి పోలవరం పూర్తి

మీడియా దుష్ప్రచారం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక్క ఇంచు కూడా తగ్గించమని సీఎం జగన్ తెలిపారు. పోలవరం టూర్ పేరుతో రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం జగన్ తెలిపారు. పోలవరం వద్ద తన అనుచరులతో చంద్రబాబు భజన చేయించుకున్నారని చెప్పారు. 2023 ఖరీఫ్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. ఉక్కు సంకల్పంతో పోలవరం నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కేంద్రం సమకారంతో ఆర్అండ్ఆర్ పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం వద్ద వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వైఎస్సార్కు అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును తన తండ్రి వైఎస్సార్ ప్రారంభించారని ఆయన వారసుడిగా కచ్చితంగా ప్రాజెక్టును తాను పూర్తి చేస్తానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

## లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణకు వైకాపా వ్యతిరేకం

ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా నిధులను లోన్ రూపమ్ లో చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని కోరాం. రైల్వే జోన్ ఏర్పాటు త్వరలో పూర్తవుతుందని కేంద్రమంత్రి తెలిపారు.

సౌత్ సెంట్రల్ రైల్వే లో ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరాం. ఎంపీ నియోజకవర్గాల వారీగా అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలు,ఇతర రైల్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరాం.రెండు వందే భారత్ రైళ్ళు ఏపీకి కోరాం. విశాఖ హైదరాబాద్, విశాఖ చెన్నై మధ్య వందే భారత్ రైళ్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఎంపీలు మిథున్ రెడ్డి తదితరులు.

## గృహనిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఓ.టి.ఎస్ (ఒన్ టైమ్ సెటిల్మెంట్) పథకంలో భాగంగా చేపట్టిన డేటా నమోదు ప్రక్రియలో పెండింగు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలున్నట్లయితే సత్వరమే పరిష్కరించాలన్నారు. ఓ.టి.ఎస్ లో రిజిస్ట్రేషన్ అయిన తరువాత స్కానింగ్, డేటా ఎంట్రీ పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు నమోదు చేయాలన్నారు. ఓ.టి.ఎస్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. గృహనిర్మాణానికి సంబంధించి మండలంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లు అయితే వెంటనే జె.సి (హౌసింగ్) దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. గృహ నిర్మాణ పనులలో నీటి సరఫరా, అప్రోచ్ రోడ్లు, లేఔట్లలో గ్రౌండింగ్ పనుల పురోగతిని సమీక్షిస్తూ పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) కల్పనా కుమారీ, పి.డీ. డిఆర్డిఏ విశ్వేశ్వరరావు, పి.డి. హౌసింగ్ శ్రీనివాస్, పి.డి. మెడ్ మార్క్ ఎన్.సరోజిని, ఎస్.ఇ. పంచాయత్ రాజ్ రవీంద్ర, జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపిడీవోలు ఆర్.డబ్ల్యు.ఎస్. తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీల చైర్మన్లు రాజీనామా

స్మార్ట్ సిటీ మిషన్లకు నామినేటెడ్ నియామకాలు చెల్లవని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ ఏపీ ప్రభత్వానికి లేఖ ంరాసింది. దీంతో తక్షణం రాజీనామాలు చేయించాలని గత డిసెంబర్లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ లేఖ రాసింది. కేంద్ర ప్రభుత్వ రాసిన లేఖ మేరకు రాష్ట్రంలో స్మార్ట్ సిటీ మిషన్ చైర్మన్లతో ప్రభుత్వం రాజీనామాలు చేయించింది. ఈమేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



***విశాఖపట్నం చేరుకున్న టీటీడీ ఛైర్మన్ వై.వీ. సుబ్బారెడ్డి ని విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, గన్నమని వెంకటేశ్వర రావు(జీవీ), కార్పొరేటర్ కంపా హెనోక్ తదితరులు.***

## ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు శతశాతం పన్నులు వసూలు చేయండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విశాఖపట్నం : ఆర్థిక సంవత్సరం ముగింపునకు 8 రోజులే సమయం ఉన్నందున ఆస్తి పన్ను వసూలును శతశాతం పూర్తిచేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు ఆయన ఛాంబర్ నుండి అన్ని జోనల్ కమిషనర్లతో, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 8 రోజులలో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, ఆస్తిపన్ను వసూళ్లు నూరుశాతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం ఎనిమిది గంటల నుండి విధుల్లో ఉండి పన్నులు వసూలు చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతున్నందున పగలు, రాత్రి కూడా శ్రమించి, పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు.

దుకాణాదారులు, అద్దెలు చెల్లించని యెడల దుకాణాలకు తాళాలు వేయాలని, అపార్ట్మెంట్ వారు సెమీబల్క్ వాటర్ పన్ను చెల్లించని యెడల ట్యాప్ కనెక్షన్లు తొలగించాలని, సుదీర్ఘకాలం పన్నులు చెల్లించని మొండిబకాయిల దారుల ఆస్తులు జప్తు చేయాలని ఆదేశించారు. పన్నుల వసూలుపై అలసత్వం వహించరాదని, అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వీడియో సమావేశంలో డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య ప్రత్యక్షంగా పాల్గొనగా, అన్ని జోనల్ కమిషనర్ల, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**

**O.S.2/2022**

Between :
Marupilla Rajendra Prasad ....Plaintiff

And
Smt Bantupalli Padmavathi ....Defendant

**NOTICE**

**TO**
**Defendant**
**Smt. Bantupalli Padmavathi,**
**W/o late Trimurthulu,**
**D.No. 16-143, LIG-II-53,A.P.H.B.Colony, P.M.Palem,**
**Visakhapatnam-48.**

Please take notice that the above suit, which is filed by the plaintiff against you for recovery of amount basing on the promissory note stands posted to **07-04-2022** for your notice. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M., on 07-04-2022** failing which the matter will be decided exparte in your absence.

**(By Order of the Court)**

Visakhapatnam,
DT:22-03-2022

**SURAPANENI RAJA LAXMAN**
Advocate
D.No.6-70, Chandrampalem,
Madhurawada,Visakhapatnam-48.
**Cell : 9866481489**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**

**I.A.6/2022 IN O.S.2/2022**

Between :
Marupilla Rajendra Prasad ....Petitioner/Plaintiff

And
Smt Bantupalli Padmavathi ....Respondent/Defendant

**NOTICE**

**TO**
**Respondent/Defendant**
**Smt. Bantupalli Padmavathi,**
**W/o late Trimurthulu,**
**D.No. 16-143, LIG-II-53,A.P.H.B.Colony, P.M.Palem,**
**Visakhapatnam-48.**

Please take notice that the above I.A.6/2022, which is filed by the petitoner/plaintiff against you under order 38 rule 5 CPC for attachment before Judgment to the petition schedule property stands posted to **07-04-2022** for your notice. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M., on 07-04-2022** failing which the matter will be decided exparte in your absence.

**(By Order of the Court)**

Visakhapatnam,
DT:22-03-2022

**SURAPANENI RAJA LAXMAN**
Advocate
D.No.6-70, Chandrampalem,
Madhurawada,Visakhapatnam-48.
**Cell : 9866481489**

**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S.820/2021**

Between :
Kota Papa Rao ....Plaintiff
And
Smt. Peela Venkata Vijaya Lakshmi and Others ....Defendants

**SUMMONS**

**TO**
**2nd Defendant**
**Peela Sai Swaroop S/o Late P.A.S.S. Satya Rao, Hindu aged 32 Years, residing at #583, Desapatrunipalem, Paravada Mandalam, Visakhapatnam-531021.**

Please take Summons that the above named plaintiff has filed the above suit for recovery of money against the assets of your father late peela Appala Surya Siva Satya Rao, lying in the hands of the defendants, and the above matter is stands posted to **08-04-2022** for your appearance, on that day you are personally or through an Advocate attend before the Honorable Court at **10.30 am**, in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**SAYYED ABDUL RAZAK**
**Advocate**
D.No.31-33-19,Opp.Ashoka Restaurant,
Leelamahal Up Road,Narayana Street,
Dabagardens,Visakhapatnam-530 020.
**Cell : 9885240837**

**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**I.A.No. 271/2021 IN O.S.820/2021**

Between :
Kota Papa Rao ....Plaintiff
And
Smt. Peela Venkata Vijaya Lakshmi and Others ....Defendants

**NOTICE**

**TO**
**2nd Respondent**
**Peela Sai Swaroop S/o Late P.A.S.S. Satya Rao, Hindu aged 32 Years, residing at #583, Desapatrunipalem, Paravada Mandalam, Visakhapatnam-531021.**

Please take Notice that the above named Petitioner/ plaintiff has filed the above suit for recovery of money against the assets of your father late peela Appala Surya Siva Satya Rao, lying in the hands of the respondents, and also filed a petition under Order 38 Rule 5 of C.P.C. for attachment of death benefits of your deceased father benefits before judgment and the above matter is stands posted to **08-04-2022** for your appearance, on that day you are personally or through an Advocate attend before the Honorable Court at **10.30 am**, in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**SAYYED ABDUL RAZAK**
**Advocate**
D.No.31-33-19,Opp.Ashoka Restaurant,
Leelamahal Up Road,Narayana Street,
Dabagardens,Visakhapatnam-530 020.
**Cell : 9885240837**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S.513/2021**

Between :
Bank of Baroda, Asilmetta Branch, Visakhapatnam Represented by its power of Attorney Holder, Sri N.Subhramanyam, S/o.Late N.Seethramaiah ....Plaintiff

And
1. Sri.Nara Viswanath, S/o.N.V.Satyanarayana & Anr ....Defendants

**NOTICE**

**TO:**
**D-1):Sri. Nara Viswanath, S/o.N.V.Satyanarayana, Aged about 60 Years, Residing at Door No.47-3-27/3, Sri Gokul Viswa Towers, Vth Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh-530 016. PAN No.AAQPN3172Q**
**D-2):Smt. N.Usha Sree, W/o.Nara Viswanath Aged about 40 Years, Residing at Door No.47-3-27/3, Sri Gokul Viswa Towers, Vth Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh-530 016. PAN No.AJQPN4607H**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of amount. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **13-04-2022 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**Hg Dt:13-04-2022**

**SRI.Y.N.RAO**
ADVOCATE
Visalakshinagar,
Visakhapatnam.
**Cell : 9247165839**

**IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE Cum V ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT : VISAKHAPATNAM**

**F.C.O.P.356/2020**

Between :
Smt. Issarapu Dedeepya @ Vunda Dedeepya …Petitioner
And
Sri Vunda Tilak Raju …Respondent

**NOTICE**

To,
**The Respondent :**
**Sri Vunda Tilak Raju**,
S/o. Jagadeswara Rao,
Hindu, aged about 28 years,
Residing at 1 st Floor, Andhra Place,
Railway New Colony, Visakhapatnam.

Please take notice that the above F.C.O.P.356/2020 filed by the petitioner against the respondent for divorce and the matter stands postedto **18-04-2022** for your appearance. You are hereby required to appearbefore the Hon'ble Court either in person or through duly instructedAdvocate on **18-04-2022 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined inyour absence.

(By Order of the Hon'ble Court)

**ANURADHA PAPPU**
Advocate
Visakhapatnam. **Cell : 9848092580**

# 3000 లీటర్ల నాటు సారా పులుపు ధ్వంసం



పాడేరు.(విజయభాను న్యూస్) : మండలం లోని గుత్తులపుట్టు పంచాయతీ లో జల్లిపల్లి గ్రామం చివారు లో స్థానిక పోలీస్ సిబ్బంది సహాయంతో రైడ్ చేసి నాటు సారా తయారు చేయటానికి ఉపయోగించే సామగ్రిని,1600 లీటర్ల పులుపుని ధ్వంసం చేశారు.అలాగే లగిసిపల్లి పంచాయతీ ఉగంగొయ్యి ఊరు చివర్లో నాటు సారా తయారు చేయటానికి ఉపయోగించే సామగ్రిని, 1400 లీటర్ల పులుపు నీ ధ్వంశం చేసినట్టు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

# రొయ్యలకు గిట్టుబాటు ధర చెల్లించాలి

గొలుగొండ (విజయభాను న్యూస్ ):సాలికమల్లవరంలో రావణాపల్లి స్వదేశి మత్స్యకారుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ పోకనాటి శ్రీను మాట్లాడుతూ ప్రస్తుతం రొయ్యల సీజన్‌లో ప్రైవేటు వ్యాపారులు కిలో రొయ్యలకు రూ.150 చెల్లిస్తుండటం వల్ల నష్టపోతున్నామని తెలిపారు. ఏప్రిల్ నుంచి కిలోకు రూ.200 చొప్పున వ్యాపారులు చెల్లించాలని తీర్మానించారు. దీనికి సొసైటీ సభ్యులు, ప్రైవేటు వ్యాపారులు అంగీకరించక పోవడంతో సమావేశం వాయిదా పడింది.

## తాడి తరలింపుపై గళమెత్తిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్ఎస్ఎమ్ఇ డైరక్టర్ నదియా



పరవాడ (విజయభాను న్యూస్) : పట్టువదలని విక్రమార్కుడి లా అవకాశం వచ్చిన ప్రతిసారీ అసెంబ్లీలో తాడి గ్రామం తరలింపు పై గళమెత్తిన పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అధీప్ రాజ్ కి ఎమ్ ఎస్ ఎమ్ ఇ డైరక్టర్ శీలం నదియా తాడి గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. తరలింపు విషయంలో మీరు తీసుకున్న ప్రత్యేకమైన శ్రద్ధకు మీరు చేస్తున్న కృషికి తాడి ప్రజలందరూ కూడా రుణపడి ఉంటాము అన్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు వృధాగా పోయినప్పటికీ నియోజక వర్గంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రధాన సమస్యగా గుర్తించి...కాలుష్య కోరల్లో చిక్కుకొని తాడి గ్రామ ప్రజలను వారి యొక్క బాధలను మీరు కళ్లారా చూసి గ్రామం తరలిస్తామని ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి తాడి గ్రామం తరలించాలని, ప్రక్రియ వేగవంతం చేయాలని శాసనసభ సాక్షిగా మీరు కోరడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడానికి మీరు చేస్తున్న కృషికి ఫలితం త్వరలోనే వస్తుందని తాడి గ్రామ ప్రజలందరూ భావిస్తున్నాం అని ఈసందర్భంగా అమె అన్నారు.

## ముమ్మరంగా ఉపాధి పనులు

మాకవరపాలెం (విజయభాను న్యూస్ ): గ్రామాల్లో ఉపాధి పనులు ఊపందుకున్నాయి. గత ఐదు నెలలుగా నిలిచిపోయిన ఉపాధి పనులు మళ్లీ రెండు వారాలుగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో చెరువుల్లో పూడికతీసే పనులను కూలీలు చేపట్టారు. మాకవరపాలెం మండలంలో నిత్యం కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారు. దీంతో చెరువులు కూలీలతో కళకళలాడుతున్నాయి.

# అరకువేలీ టౌన్ షిప్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**- ఎక్కడికక్కడ మోటార్, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఏర్పాట్లు**

**- టౌన్‌షిప్‌లో మొత్తం ఆర్‌డబ్ల్యూ ఎస్‌డీఈఈతో తిరిగి పరిశీలించిన సర్పంచ్ దాసుబాబు**



అరకులోయ (విజయభాను న్యూస్) : అరకువేలీ టౌన్ షిప్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి పెదలబడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఉపక్రమించారు. అరకువేలీ టౌన్ షిప్ పరిధిలో ఉన్న కంఠబన్నుగుడ, సరభగుడ, సీ కాలనీ, హౌసింగ్ కాలనీ, నిషాని గుడలో తాగునీటి సరఫరాకు ఒకే ఒక్క మోటారు, వాటర్ ట్యాంక్ ఉండడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుందని గుర్తించి పరిష్కారానికి మార్గాలు అన్వేషించారు. టౌన్‌షిప్‌లో చాలా చోట్ల పైపులైన్లు దెబ్బతినడంతో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, ఈ నేపథ్యంలో మంగళ వారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జయరామ్‌తో కలసి పెట్టెలి దాసుబాబు అరకువేలీ టౌన్ షిప్ మొత్తం పరిశీలించారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన పరిశీలన పది గంటల వరకూ సాగింది. ఏ ఒక్కరూ తాగునీరు అందలేదన్న ఫిర్యాదు రాకుండా అందరికీ పుష్కలంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని దాసుబాబు కోరారు. ప్రధానమంత్రి జలజీవన్ మిషన్ పథకంలో ప్రతి కాలనీకి ఒక మోటారు బోరు, వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఈఈ జయరామ్ నూ కోరారు. ప్రధాన మంత్రి జలజీవన్ మిషన్‌లో ఎన్ని నిధులు ఇవ్వగలరో...అన్నీ మంజూరు చేసి అదనంగా నిధులు కావాల్సి ఉంటే పంచాయతీ నుంచి కేటాయిస్తామని దాసుబాబు ఈ సందర్భంగా డీఈఈతో అన్నారు. వేసవిలో టౌన్ షిప్‌లో ఏ ఒక్కరూ తాగునీటి సమస్యతో బాధపడకూడదని, ఆ దిశగా మరమ్మతులకు గురైన పైపులైన్ల మరమ్మతులు, కొత్త ట్యాంకులు, మోటార్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన డీఈఈని కోరారు. సమస్యపరిష్కారాని కృషి చేస్తామని డీఈఈ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు త్రినాథ్, కిల్లో నాగరాజు, చందు, ఆర్కే, సీమోన్, మాజీ ఎంపీటీసీ కుమార్, కాంట్రాక్టర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ టీడీపీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గా ప్రసాదరావు



సబ్బవరం(విజయభాను న్యూస్) : పెందుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గా సబ్బవరం మేజర్ పంచాయితీ సర్పంచ్ దేడ్డెం ప్రసాదరావు ను ఎన్నిక చేసినట్లు పెందుర్తి నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాదరావు మాట్లాడుతూ తనపై నమ్మకముంచి పదవీ ఇచ్చినందుకు శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

మండల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈనెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలి



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : ఈనెల 28 29 తేదీల్లో దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయా లని సిఐటియు ఆధ్వర్యంలో నోటీసులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తగరపువలస వర్తక సంఘం అధ్య క్షులు దుర్గా మురళి కి సమ్మె నోటీస్ అంద జేశారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 28నే జిల్లా వ్యాప్తంగా బంద్ కూడా నిర్వహించడం జరుగుతుందని సిఐటియు నాయకులు తెలియ జేశారు.

ఈ బందుకు భీమిలి తగరపలస ఉన్న ప్రాంతంలో సినిమా హాల్స్ ప్రైవేట్ స్కూల్లో షాపులు హొటల్స్ ఆటోలు మినీ వాహనాలు ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలు స్వచ్ఛందంగా బంద్ చేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకించి బంద్ కి మద్దతు తెలియజేస్తారని వారి ప్రజలను కోరారు.సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు రవ్వ నర్సింగ్ రావు ఎస్ అప్పలనాయుడు ముఠామేస్త్రి మగధ ఈశ్వరరావు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# సాలపువానిపాలెం వద్ద ఐషర్ వ్యాన్ బోల్తా



గాజువాక (విజయభాను న్యూస్ ): జాతీయ రహదారి సాలపువానిపాలెం వద్ద మంగళవారం ఐషర్ వ్యాన్ (ఎ పి 05టి బి 1744) అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం లంకెలపాలెం నుంచి అనకాపల్లి వెళ్తుండగా ఐషర్ వ్యాన్ అదుపుతప్పడంతో బోల్తాపడింది. విషయం తెలుసుకున్న పరవాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్రమబద్దీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# వైసిపి పాలనలో ప్రజలు ఇబ్బందులు

## పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



కొయ్యూరు (విజయభాను న్యూస్ ): వైసీపీ పాలనలో ప్రజలు ఇబ్బందులు పెరిగిపోయాయని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మంగళవారం కొయ్యూరు మండ లం బట్ట పనుకుల, నడిం పాలెం, శరభన్నపాలెం పంచాయతీలలో టీడీపి ఆత్మ గౌరవ సభలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహణ్‌రెడ్డి 45 ఏళ్లకే పింఛన్ అని, ఇద్దరు పిల్లలకి అమ్మఒడి ఇస్తానని, నెలకు మూడువేల రూపాయలు పింఛన్ ఇస్తానని మోసం చేశారన్నారు. అధికారం చేపట్టి నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ అమాంతం పెంచేసి పేద ప్రజల అందర్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. వీటన్నింటిని ప్రజలు గుర్తించి మళ్ళీ తిరిగి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, తోట దొరబాబు, కొర్రు రాము, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఊహాలోకంలో...

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమ యిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

### - ముఖ్య అతిథిగా హాజరైన నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు ముఖ్య అతిథిగా హాజరై, 26వ వార్డు రామకృష్ణనగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిపించారు.. ఆలయ పాలక మండలి సభ్యులుగా నియమితులైన బొడ్డేటి కిరణ్ కుమార్ ,ఉప్పాడ రాము, శ్రీదేవి , అమ్మాజీ, రవిబాబు , కాళ్ల రాజ్యలక్ష్మి , వై మార్తాండ మూర్తి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు, ఈఓ జగన్నాథం, పాండవ శీను,సునీల్,శ్యామల,గండ్రేటి ఉగాది , హరి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలోని ఒత్తిడులకు క్రీడలు మంచి ఉపశమనం

### విద్యుత్ ఉద్యోగుల క్రీడా, సాంస్కృతిక పోటీలు ప్రారంభించిన ఈపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు




విశాఖపట్నం(విజయభాను న్యూస్): విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులకు క్రీడలు మంచి ఉపశమనమని ఈపిడి సిఎల్ సిఎండి కె.సంతోషరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్ సర్కిల్ విద్యుత్ ఉద్యోగుల కొరకు ఏర్పాటుచేసిన క్రీడా సాంస్కృతిక పోటీలను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు మంగళవారం ఉదయం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి కె.సంతోషరావు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు నిరంతరాయంగా కృషి చేస్తున్న సిబ్బంది ఒత్తిడిని తగ్గించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. క్రీడల వలన శారీరక, మానసిక రుగ్మతలుండవని, జీవిత లక్ష్యాలను చేరుకోవటానికి ఎంతో ఉపయోగపడతాయని, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మన సంస్కృతిని తెలియచేయవచ్చన్నారు. ఈపిడిసిఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి విద్యుత్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనటం ద్వారా తమ ప్రతిభను, క్రీడాస్ఫూర్తిని, ఐకమత్యాన్ని చాటాలన్నారు. విశాఖపట్నం సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ఏ.వి.వి.సూర్యప్రతాప్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి. చంద్రం, బి.రమేష్ ప్రసాద్, సిజిఎంలు వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, ఒ.సింహాద్రి, బి.రామచంద్ర ప్రసాద్, ఎస్.మసిలామణి, జిఎంలు, కార్పొరేట్ కార్యాలయ ఉద్యోగులు, వైజాగ్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కవి సమయం

## మానవ జీవితం

బహు అమూల్యం మానవ జీవితం
రెప్పపాటు జీవితం నీటిబుడగ సమానం
గడిచే ప్రతిరోజు మృత్యువుకు చేరువ
మన సత్కర్మలు, ధర్మాచరణే
పై జీవితానికి పునాది
మానవ సేవతో తరిస్తూ
మంచిని పెంచుతూ, సంపదలు పంచుతూ
నలుగురితో ఒక్కరిగా కలిసి మెలిసి జీవిస్తూ
శాశ్వతానందాన్ని అనుభవిస్తూ
జీవితానికి సార్థకత
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యం

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : షష్టి తె.3.54; అనూరాధ రా.8.51; రా.వ.2.01ల 3.30.

బుధవారం 23-03-2022

a **మేషం** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్రం ధనం బాగా ఖర్చు చేశారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

c **మిధునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదుర వుతుంది.

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగా దాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి.

f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభమవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

k **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయా ల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపద లను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమ శివుడిని పూజించడం వలన ఫలితం ఉం టుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబు తున్నాయి. సోమవారం పరమ శివుడికిఅత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరు తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తు న్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు


శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని ..

సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమ ర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలా కుతలం చేస్తుంటాయి.

అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



## దివీస్ యాజమాన్యం వలల సామాగ్రి అందజేత

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : సముద్రంలో అకస్మాత్తుగా వచ్చిన ఆటల పోటీల వల్ల చిరిగి పోయిన వలలకు మరామ్మతులు చేసుకునేందుకు ఏభై వేలు విలువైన వలల సామాగ్రినీ అన్నవరం పంచాయతీ పాలెం గ్రామ మత్స్య కారుడు రాగతి బ్రహ్మయ్య కు దివీస్ యాజమాన్యం వారు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మెరుగ సంతోషి కుమారి మాట్లాడుతూ మత్స్య కారుల జీవనో పాదికి కావల్సిన సహాయ సహకారాలు అడిగిన వెంటనే అందించిన దివీస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యా క్రమంలో దివీస్ కోర్పొరేట్ సామాజిక బాధ్యత అధికారి ఇ ఎస్ నాగరాజు కె నరసింహ వై సి పి నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టికపై తనిఖీలు

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : జీవీఎంసీ కమీషనర్ లక్ష్మిషా ఆదేశాల మేరకు తగరపువలస మార్కెట్ మరియు కిరాణా షాపులు మరియు స్వీట్ షాప్ లు మరియు స్ట్రీట్ వెండర్స్ తనిఖీలు చేసి ప్లాస్టిక్ సీజ్ చేసి పదివేలు జరీమానాలు విధించామనీ శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు తెలిపారు. అలాగే ఇకపై ప్రతి రోజు జరీమానాలు విధిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని 75 మైక్రోన్ కన్నా తక్కువ మందం కలిగిన కవర్లు వాడరాదవి తెలియజేశారు.

## అనాధల మధ్య నిరాడంబరంగా.. ద్రోణంరాజు శ్రీవాత్సవ జన్మదినోత్సవ వేడుకలు

### అనాధలకు.. వస్త్రదానం, అన్నదానం.. విద్యార్థులకు.. స్టడీ మెటీరియల్ పంపిణీ..

అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ వన్టౌన్లో ఉన్న వివేకానంద అనాధ ఆశ్రమంలోని.. అనాధల మధ్య నిరాడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.అనాధలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఘనంగా అన్నదానం చేపట్టారు.. వివేకానంద ట్యూషన్ సెంటర్లో చదువుతున్న విద్యార్థులకు.. స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు.. వివేకానంద అనాధ ఆశ్రమంలో.. ఆశ్రయం పొందుతున్న వారెవరు అనాధలు కాదని ఆయన వ్యాఖ్యానించారు. సొంత తల్లి తండ్రుల కన్నా మిన్నగా.. వీరిని ఆదరిస్తున్నారని కొనియాడారు. వీరందరి మధ్య జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అంతకుముందు గోమాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## శ్రీనూకాలమ్మ వారి దేవస్థానం ఆధ్వర్యంలో బహిరంగ వేలం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో ఉన్న శ్రీనూకాలమ్మ వారి దేవస్థానం దేవాదయ ధర్మాదాయశాఖ యొక్క కొత్త అమావాస్య జాతర ఉత్సవం సందర్భంగా అమ్మవారికి భక్తులచే సమర్పించబడిన తలనీలాలు, కొబ్బరి ముక్కలు పోగుచేసి తీసుకునే హక్కునకు ఈ నెల 25వ తేదీన శుక్రవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పర్యవేక్షణలో గ్రామ పెద్దల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఒ బివిఎఎస్.మురళీకృష్ణ తెలిపారు. తేదీ 29.03.2022 నుంచి 09.04.2022 వరకుఅమ్మవారికి భక్తులు సమర్పించు తలనీలాలు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసి తీసుకునే హక్కునకు వేలం నిర్వహిస్తామన్నారు. పాటదారులు పాటకు ముందు దరవత్తు సొమ్ము రూ.30వేలు చెల్లించాలన్నారు. హెచ్చుపాటదారుడు పాట కొట్టివేసిన వెంటనే ప్రధమ దరావత్తుతో కలుపుకొని మొత్తం సొమ్ము వెంటనే చెల్లించాలన్నారు. ప్రతీ పాటదారుడు ఆధార్ కార్డు నకలు తీసుకురావాలని, ఏ కారణం చేతనైన పాట ఆపుచేయుటకు గానీ వాయిదా వేయుటకు గానీ రద్దు చేయుటకు దేవాదాయధర్మదాయ శాఖ అధికారులకు అధికారం ఉందన్నారు. సదరు పాట దేవాదాయధర్మాదాయశాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి జరుగు తుందన్నారు. ప్రతీపాటదారుడు తనకు గల స్థితిగతులను తెలియజేయు సాల్వేన్సి సర్టిఫికేట్ రూ.లక్షల తక్కువ కాకుండా ఆయా గ్రామాల రెవెన్యూ అధికారి వద్ద నుండి పొంది పాటకు ముందు దేవస్థానం అధికారులకి సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 9110357800 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ సేవా కార్యక్రమాలు



మాకవరపాలెం: తామరం అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల సేవా కార్యక్రమంలో బాగంగా తామరం గ్రామంలో పాఠశాల, సచివాలయం, రోడ్డు పక్కల మొక్కలు నాటారు. వివిద రకాలైన మొక్కలు నాటడం వలన అవి పెరిగి ఆక్సిజన్ అందిస్తాయని, దీని ద్వారా సకాలంలో పడతాయని గ్రామ పెద్దలు హరిబాబు తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్ విబాగం కోఆర్డినేటర్లు గోపి, గణేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, అచ్యుత్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుమ్మ పెడబిడ్డ పంచాయతీల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు




అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం గుమ్మ పెడబిడ్డ పంచాయతీల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు అంటిపర్తి బుచ్చిబాబు, మండలతెలుగు దేశం పార్టీ అద్యక్షుడు, బుచ్చిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతం, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా ప్రతి కార్యకర్తల పని చెయ్యాలని తెలియ జేయడమైనది కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జిబాబు ప్రధాన కార్యదర్శి ఆనంద్ జోగులు మాజీ ఎంపీటీసీ సోమనాయుడు బిడ్డ దేముడు బిడ్డ గంగులు సోవెరీ వెంకటరావు బిడ్డ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ అభయ అంజనేయస్వామి 13వ వార్షికోత్సవం



ఆనందపురం (విజయభాను న్యూస్) : ఆనంద పురం మండలం నెళ్లెరు గ్రామం శ్రీ శ్రీ శ్రీ అభయ అంజనేయ స్వామి 13వ వార్షికోత్సవం బంక సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం కి భీమిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగ భూషణరావు విరాళం అందజేశారు. మంగళ వారం శ్రీ శ్రీ శ్రీ అభయ అంజనేయస్వామి వారిని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్., స్వామి వారిని దర్శించుకున్నారు.



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్వామి ఆత్మవిదానంద జీ మహారాజ్, సెక్రటరీ గా సుమారు 8 సంవత్సరాలు విశాఖపట్నం రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో సేవలు అందించి బెంగళూరు మఠానికి వెళు తున్నారని అనంతరం వారి స్థానం లో "స్వామి బోధమయానంద జీ మహరాజ్" ప్రస్తుతం డైరెక్టర్, సుమారు 13 సంవత్సరాలు వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్, రామకృష్ణ మఠం, హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న స్వామిజి విశాఖపట్నం రామకృష్ణ మిషన్ ఆశ్రమానికి 02-04-2022 సాయంత్రం సెక్రటరీగా బాధ్యతలు స్వీకరిస్తారని తెలి పారు. మంగళవారం విశాఖ విమానా శ్రయంలో స్వామి బోధమయానంద జీ మహరాజ్" ని విశాఖపట్నం రామకృష్ణ ఆశ్రమము సభ్యులు సాదరంగా ఆహ్వా నించారు.

- స్వామి యోగీశానంద

## రహదారి ఉంటేనే గ్రామాభివృద్ధి

### - జెడ్పీ టీసీ సభ్యులు దీసరి గంగరాజు

అనంతగిరి (విజయభాను న్యూస్ ) : మండలంలోని పైనంపాడు పంచాయతీ లో కోటి 40 లక్షల తో రహదారి కి అనంతగిరి జిల్లా పరిషత్ సభ్యులు దిసరి గంగారాజు, ఎంపిపి నిలవేణి సంయుక్తంగా శంఖుస్థాపన నిర్వహించారు. మంగళవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో ఎగువసోనభ నుంచి కాకరపాడు గ్రామానికి సుమారు 5కిలోమీటర్లు కు గాను కోటి 40 లక్షల రూపాయల కేటాయింపు జరిగిందని వారు తెలిపారు. గతం లో మంజూరైన అనివార్య కారణం ల వలన మధ్యలో నిలిచిపోయందని కానీ ఇప్పుడు మళ్లీ మంజూరు అయిందని తెలిపారు. మారుమూల ప్రాంతాలకు రహదారి, విద్యుత్తు ముఖ్యంగా ఉంటే సగం అభివృద్ధి జరిగినట్లు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి.ఆర్ ఏ.ఇ. ఇ మాణిక్యం మాట్లాడుతూ మండలంలో రహదారులు గాని మరి ఏ ఇతర అభివృద్ధి కార్యక్రమం అయినా కావాలంటే ముఖ్యంగా పంచాయతీ తీర్మానం అవసరం అని తెలిపారు. అలాగే పరిపాలన సౌలభ్యం కొరకు మండలంలోని డి.డి. ఓ కార్యదర్శిలను మార్పులు చేర్పులు చేస్తున్నట్లు ఏ.పి.పి తెలిపారు. అదేవిధంగా ఏ అభివృద్ధి పని జరగాలన్నా గ్రామస్తులు సహకారం ఎంతో అవసరం అని జెడ్.పి.టి.సి గంగారాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకరపాడు గ్రామస్తులు ఎం.పి.పి కి జెడ్. పి.టి.సి గంగారాజు లకు గిరిజన సాంప్రదాయం ప్రకారం కాకరపాడు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పైనంపాడు సర్పంచి సిద్దరి చెల్లమ్మ, ఎం.పి.టి.సి తమ్మన్న, మాజీ వైస్ ఎం.పి.పి గుండన్నా, మండల కొఅప్సన్ మెంబర్ షేక్ మాధినా, సి.పి.ఎం మండల కార్యదర్శి నాగులు, వార్డు మెంబర్ మోహనరావు, గ్రామస్తులు సత్యరావు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ, రాష్ట్ర స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో గురుకులం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

సబ్బవరం (విజయ భాను న్యూస్) : ఈ నెల 19,20 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కె. పి. పాలెం లో జరిగిన జాతీయ, రాష్ట్ర స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో స్థానిక అంబేద్కర్ గురు కులం విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. విజయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఎస్. నవీన్, బి. జ్యోతి స్వరూప్, ఎం.సన్ని కిషోర్,జె. హేమంత్ సాగర్ లు మంచి ప్రతిభను కనబర్చి విశాఖ జిల్లా బాలుర జట్టు ను ప్రధమ స్థానంలో నిలిపి ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే నవీన్, జ్యోతి స్వరూప్ లు ఏప్రిల్ లో మహారాష్ట్రలో నాందేడ్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ విజయకుమార్, ఫిజికల్ డైరెక్టర్ వి. ఉమా మహేశ్వరరావు, పిఈటి, జి. తరుణే శ్వరరావు, సిబ్బంది అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా పరదేశిమాంబ పండుగ

### అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్, వైస్ ఎంపీపీ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము భరణికం గ్రామప్రజల అరాధ్య దేవతైన శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా మంగళవారం అమ్మవారిని గ్రామ సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ మరియు వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. భక్తులు అందరూ అమ్మవారిని దర్శించుకోని మొక్కలు తీర్చికున్నారు. గ్రామంతా విద్యుత్ అలంకరణ ప్రజలును ఏంతగానో అకట్టు కున్నాయి. అనంతరము సాయంతరము ఏర్పాటు చేసిన పలు సంస్కృతి కార్యక్రమాలును ప్రజలుందరూ ఎంతగానో తిలకించారు.

ఈ కార్యక్రమంలో....

జెర్రిపోతుల నర్సింగరావు, బోండా సతీష్ ,గ్రామ వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు తథితర్లు పాల్గొన్నారు.


## సిహెచ్.నాగాపురం జగనన్న కాలనీలో బోర్‌వెల్ పనులు ప్రారంభం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం జగనన్న కాలనీలో బోరెవెల్ పనులను సర్పంచ్ యలమంచిలి రఘు రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వారికి నీటి ఇబ్బందులు లేకుండా ఈ బోర్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పాశిల సుబ్రహ్మణ్యం, పార్టీ ప్రెసిడెంట్ లంకలోవ, వైసీపీ నాయకులు గంట్ల బుచ్చిబాబు, ఎర్ర దివానం పాల్గొన్నారు.



బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రఘురామ్

# కార్యదర్శి ప్రశాంత్ రూపాయి వర్క్ చేయకుండా నిధులు స్వాహా



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 972442.82 | 885792.00 | 0.00 | Total | | | 0.00 | 0.00 | 0.00 | |
| | | | Closing Balance | | | 0.00 | 972442.82 | 885792.00 | |
| 972442.82 | 885792.00 | 0.00 | 16/03/2021 | FFC/2020-21/P/9 | | 0.00 | 127414.00 | 0.00 | |
| | | | Classification :- Scheme Name-Fourteen Finance Commission 2215-101-80-Other Expenditure | | | | | | |
| | | | Particulars :- Gravity secheme repairs at Bonguja village | | | | | | |
| | | | 16/03/2021 | FFC/2020- | | 0.00 | 492179.00 | 0.00 | |

Sun Mar 13 07:47:29 IST 2022 Page No.01

ama Panchayat: KIVARLA for the Month of March Financial Year 2020-2021

| Amount (in Rs.) Treasury PD Account | Bank | Post Office | Payments Date | Voucher No | Cheque No | Amount (in Rs.) Cash | Treasury PD Account | Bank | Post Of |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 21/P/10 | | | | | | |
| | | | Classification :- Scheme Name-Fourteen Finance Commission 2215-101-80-Other Expenditure | | | | | | |
| | | | Particulars :- New Gravity secheme at putika puttu | | | | | | |
| 972442.82 | 885792.00 | 0.00 | Total | | | 0.00 | 619593.00 | 0.00 | |
| | | | Closing Balance | | | 0.00 | 352849.82 | 885792.00 | |
| 352849.82 | 885792.00 | 0.00 | 21/03/2021 | FFC/2020-21/P/8 | | 0.00 | 90000.00 | 0.00 | |
| | | | Classification :- Scheme Name-Fourteen Finance Commission 2801-101-82-Current Consumption Charges | | | | | | |
| | | | Particulars :- Street lights maintenance of Current cc charges | | | | | | |
| 352849.82 | 885792.00 | 0.00 | Total | | | 0.00 | 90000.00 | 0.00 | |
| | | | Closing Balance | | | 0.00 | 262849.82 | 885792.00 | |
| 262849.82 | 885792.00 | 0.00 | 29/03/2021 | FFC/2020-21/P/13 | | 0.00 | 163229.00 | 0.00 | |
| | | | Classification :- Scheme Name-Fourteen Finance Commission 2515-103-80-Other Expenditure | | | | | | |
| | | | Particulars :- Andhra Pradesh government dedication | | | | | | |
| 262849.82 | 885792.00 | 0.00 | Total | | | 0.00 | 163229.00 | 0.00 | |
| | | | Closing Balance | | | 0.00 | 99620.82 | 885792.00 | |



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలంలోని పుత్తికపుట్టు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు శెట్టి రాజు వెలుగులో తెచ్చినా అవినీతి, కివర్ల పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తేదీ:-16-03-2021 వోచర్ నెంబర్ :-21/P/10 న రూపాయలు 492179.00/-గత సం॥ మార్చి నెలలో డబ్బులు వర్క్ అయిపోయింది అని చెప్పి డ్రా చెయ్యడం జరిగింది. ఇప్పటికీ సంవతసరం అయినా వర్క్ పూర్తి చెయ్యని పరిస్థితి బీజేపీ వెలుగులోకి తెచ్చినా వర్క్ ఏమాత్రం నాణ్యత పాటించి వర్క్ చెయ్యడం లేదు అలాగే అక్కడ గ్రామస్తులకు కూలీ డబ్బులు కూడా చెల్లింపు సరిగా చెయ్యడం లేదు బీజేపీ పార్టీ అవినీతి బయట పెడితే మండల స్థాయి అధికారులు, వైస్సార్సీపీ పార్టీ నాయకులు, అధికారులు అవినీతికు సపోర్ట్ చేస్తున్న పరిస్థితి, నెలకొంది వైయస్సార్ సిపి, ప్రభుత్వం అవినీతి చెయ్యడం ముందు ఉంటుంది అని నిరూపించు కున్నారు.

అవినీతి ఆధారాలతో చూపెడుతున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. అనంతగిరి మండలంలో అవినీతి ఎక్కువ అయిపోయింది. కావున బీజేపీ అవినీతిని ప్రజలకు బయట పెడుతూనే ఉంటుంది దీనిపై స్పందనలో తెలియచేస్తూ వర్క్ చేస్తున్న ఫోటోలు మొదలగు ఆధారాలు పై అధికారులకు త్వరలో తెలియజేస్తాము.

# వృద్ధుల మరియు చిన్నారుల సేవలో డాక్టర్ ఎస్.ఆర్. కె. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు




యానాం (విజయభాను న్యూస్) : స్థానిక ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్. ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ఆరవ రోజున యానం వృద్ధాశ్రమాన్ని సందర్శించి వారికి పండ్లు పంచిపెట్టారు. వాలంటీర్లు ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ వారి చైల్డ్ లైన్ను సందర్శించి అక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమా లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో సేవా దృక్పథం పెరుగుతుందని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ టి. వెంకటస్వామి మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలలో తమ జీవితాలను త్యాగం చేస్తున్నవారు నిజంగా ధన్యజీవులు అని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు ఫణి మాట్లాడుతూ చైల్డ్ లైన్ వారి సేవలను వినియోగిం చుకోవాలని కోరారు.

మధ్యాహ్నం డాక్టర్ ఎస్.ఆర్.కే గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల మరియు ఎస్.టి.పి.పి. జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన నిర్వహించిన సదస్సులో ఇంగ్లీషు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చెల్లె నరేష్ "వ్యక్తిత్వ వికాస శిక్షణ" పై మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనలో దాగివున్న ప్రతిభను తెలుసుకోవటం వ్యక్తిత్వ వికాసంలో తొలిమెట్టు అని తెలిపారు. ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ తాతపూడి ముత్యాలు దత్తత గ్రామాల అభివృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఎన్.ఎస్.ఎస్. రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ మాట్లాడుతూ...

సమాజం వృద్ధుల పట్ల గౌరవంతోనూ, ప్రేమతోను, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ టి వెంకటస్వామి, ఎస్. టి. పి. పి. జూనియర్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. భానుప్రసాద్, ఎన్. వెంకట కృష్ణంరాజు, జి. రత్నప్రభ, జి. హెచ్. కె.ఎస్. ప్రభాకర్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరగాలని టీడీపీ శ్రేణులు అమ్మవారికి పూజలు



పాడేరు (విజయభాను) : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరగాలని మోదకొండమ్మ అమ్మవారి కి పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 29న ఘనంగా జరుపుకొనుటకు సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందని పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ అందరిని ఏకం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్లి పార్టీ విజయానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.పార్టీ బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు మణికుమారి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ కాంతమ్మ,మాజీ చైర్మన్ ఎన్ వి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి బోర్రా నాగరాజు,జిల్లా ప్రతినిధి సుబ్బారావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి విజయ రాణి, మాజీ మండల అధ్యక్షుడు రామారావు,మాజీ ఏఎంసీ డైరెక్టర్ బి వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కాఫీ ప్రాజెక్టుకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద గిరిజనులకు ఆర్థిక సహాయం అందించాలి పార్లమెంట్లో లేవనెత్తిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కంద్ర ప్రభుత్వం కాఫీ ప్రాజెక్టుకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద గిరిజనులకు ఆర్థిక సహాయం అందించాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నను లేవనెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద గిరిజన వర్గాల అవసరాలను తీర్చడానికి, వారి జీవనోపాధికి స్థిరమైన ఆదాయాన్ని అందించడానికి పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న కాఫీ ప్రాజెక్ట్కు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మద్దతు ఎంతైనా అవసరం ఉందన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలోని, పాడేరు నియోజకవర్గం, ఇది ప్రధానంగా తూర్పు కనుమల కొండలను కలిగి ఉండి, ఈశాన్యం నుండి నైరుతి వరకు దాదాపు 161 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉందన్నారు.

ఈ విషయం ఆగస్ట సభ దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. విశాఖపట్నం జిల్లాకు చెందిన దాదాపు 1,54,413 మంది చిన్న, పేద, సన్నకారు గిరిజన రైతులు 1,58,021 ఎకరాల్లో కాఫీని పండిస్తున్నారు. సంవత్సరానికి దాదాపు 11,000 మెట్రిక్ టన్నుల క్లీన్ కాఫీ లభిస్తుందని, దీని విలువ రూ.180- రూ.200 కోట్లు దీనికి సంబంధించి నా నియోజకవర్గమైన అరకులోని పాడేరు ఐటీడీఏలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్తో కలిసి కొత్త కాఫీ ప్రాజెక్ట్, కాఫీషేడ్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పేదరికం, నిరుద్యోగాన్ని అధిగమించడానికి పేద గిరిజన సంఘం నుండి మరింత విస్తరణ మరియు నిరంతర డిమాండ్ కోసం అపారమైన అవకాశాలు ఉన్నందున, ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ కన్వర్జెన్స్తో కాఫీ సాగును ప్రోత్సహించడం ఒక సాహసమనే చెప్పాలి, కాఫీ పంట లేకుంటే గిరిజన జీవితాలు దుర్భరంగా ఉంటాయన్నారు, ఎన్ఆర్ ఇజిఎస్ నిధుల నుండి వేతన భాగం మాత్రమే చెల్లించబడుతుందని, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఫండ్లో ఎటువంటి మెటీరియల్ కాంపోనెంట్ కేటా యించబడలేదని నేను ఈ సభ దఅష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. మెటీరియల్ కాంపోనెంట్ ఏపి ప్రభుత్వం యొక్క ట్రైకార్ నిధుల నుండి పొందబడిందని, కాఫీ షేడ్ కార్యక్రమాల అమలు ద్వారా ప్రతి ఏటా దాదాపు రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు సమాజంలోని అర్హులైన బలహీన వర్గాలకు నేరుగా అందుతోందన్నారు. ఈ విషయంలో పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న కాఫీ ప్రాజెక్టుకు ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ కింద ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లోని గిరిజన సమాజానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.

# నందివలస గ్రామంలో కాంగ్రెస్ పార్టీ (డిజిటల్ మెంబర్ షిప్) నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం



అరకులోయ (విజయభానున్యూస్) మండలంలోని మాదల పంచాయతీ నంది వలస గ్రామం లో కాంగ్రెస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ సభ్యత్వ నమోదుపై ఆసక్తి చూపుతున్న ఆదివాసీ ప్రజలు.గిరిజన ప్రాంతంలో శరవేగంతో అత్యధికంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ డిజిటల్ డిజిటల్ మెంబర్షిప్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికై తీవ్రంగా కృషి చేస్తున్న రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి.

నంది వలస లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు. ఆద్వార్యంలో పర్యటించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ (డిజిటల్ మెంబర్ షిప్) నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టరు . ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ పాచిపెంట శాంతకుమారి. మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ను తెచ్చుకుందాం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

చాలామంది యువకులు మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీసభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందనారు ఈ కార్యక్రమంలో భాగంగా అరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పునర్ నిర్మాణంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కార్యకర్తలు నాయకులు కష్టపడి క్రియాశీలక పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం లో కార్యకర్తలు ప్రజలు భాగస్వాములు కావాలని, కాంగ్రెస్ పార్టీ డిజిటల్ నెంబర్ షిప్పృత్వం తీసుకోండి కాంగ్రెస్ పార్టీ లో చేరండని పాచిపెంట శాంతకుమారి.పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ (డిజిటల్ నెంబర్ షిప్) సభ్యత్వ నమోదు చేసుకొన్న ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలిపారు.

ఇదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నమోదు, క్షేత్రస్థాయిలో అత్యధికంగా ఆకర్షించి నమోదు చేసుకునేలా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ యొక్క కార్యచరణ విధివిధానాలను ప్రజలకు వర్ణిస్తూ దేశంలో నేటి ప్రభుత్వాలు పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కలిగేలా కష్టపడి కృషి చేయాలన్నారు.

2024 కు గెలవడమే ప్రథమ మన లక్ష్యమని, అందుకు క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలనీ అన్నారు. గిరిజన స్త్రీలు యువకులు అత్యధికంగా ముందుకు రావడంపై ఆమె వారికి ప్రశంసించార. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట చిన్నస్వామి అరకు వేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు మొస్య ప్రేమ్ కుమార్, గెమ్మెలి అప్పలస్వామి, కొర్ర దొంబన్న, చిక్కుడు లచ్చన్న, చిక్కుడు ఎర్రన్న, గుమ్మడి ఎర్రన్న, చిక్కుడు సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు యువకులు గిరిజన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) మరియు, (బాలురు) తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య నాయకులు పరిశీలన





అనంతగిరి (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండల పరిధిలో ఉన్న కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు) మరియు అనంతగిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికల )పాఠశాలలో మంగళవారం తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వనుగు త్రినాధ్ అరకు నియోజకవర్గ నాయకులు అంటిపర్తి రవీంద్రనాయక్ పర్యటించారు ఆదివారం జ్యోతి దినపత్రిక లో వచ్చిన కథనలకు స్పదించిన టి.ఎన్.ఎస్.ఎప్ నాయకులు ఈ మేరకు ఆయా పాఠశాలలో జ్యోతి దినపత్రికలో వచ్చిన కథనలను తెలుగునాడు విద్యార్థి సమాఖ్య నాయకులు తీవ్రంగా ఖండించారు వాస్తవాలను వదిలేసి అవస్తవలను చూపించటం సరైన పద్ధతి కాదు అన్నారు ఈ విద్య ను బోదించే విద్య పాఠశాలపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేయటం ఏంటి అని ప్రశ్నించారు మంగళవారం అనంతగిరి మండలం లో ఆయా పాఠశాలలో పర్యటించి విద్యార్థులకు ఎప్పుడు టి.ఎన్.ఎస్.ఎప్ అండగా ఉంటుంది అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు నేడు కార్యక్రమం లో అభివృద్ధి చెందని గిరిజన పాఠశాలలను అభివృద్ధి చేసేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గిరిజన ప్రాంతంలో ఉన్నా ప్రతి మారుమూల గ్రామానికి సరైన విద్య వైద్యం అదించాలని టి.ఎన్.ఎస్.ఎప్ నాయకులు పార్కొన్నారు ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎప్ అనంతగిరి మండల నాయకులు పాల్గొన్నారు.



# సంప్రదాయాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలి

**- శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవంలో నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు**




మర్రిపాలెం (విజయభాను న్యూస్) : ఆలయాల్లో సంప్రదాయాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆలయ పాలక మండలి సభ్యులకు సూచించారు. ఈ మేరకు జీవీఎంసీ 53 వ వార్డు సాయి నగర్ వద్ద వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా నియమితులైన ఆలయ పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ ఇనస్పెక్టర్ శ్రీనివాసరాజు, ఆలయ ఈ.ఓ బండారి ప్రసాద్ సమక్షంలో లోకనాథ్ పాత్రో, గుంజ రామశాస్త్రులు, పడాల రమాదేవి, ఉప్పటి అచ్యుతరావు, భీమరశెట్టి వరలక్ష్మి , ముళ్ళపూడి ప్రభాకర్ ద్వాదశి మంగ రామలక్ష్మి లు ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పై పుర్వ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ సిబ్బంది సమన్వయపరుస్తూ పనిచేయాలన్నారు. అదేవిధంగా భక్తులను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా చూడాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పూజారి నుండి అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత కల్పిస్తూ వారికి చేయూతనిస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ,వార్డు అధ్యక్షుడు, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ గుజ్జు వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, షేక్ బాబ్జి, ఈదుల రామారావు, రామలక్ష్మి, సుశీల చిరంజీవి, జయలక్ష్మి ,గణేష్, చిన్న, శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు, హనుమంత్, రవణమ్మ, మంగ, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# 2030 నాటికి దేశంలో 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం

**- రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : ప్రధానమంత్రి కాప్ 26 సద్దసులో చేసిన ప్రకటనకు అనుగుణంగా దేశంలో 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర స్థాపిత పునరుద్పాక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పునరుద్పాతక ఇంధన శాఖ మంత్రి ఆర్.కె. సింగ్ మంగళవారం రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. పునరుద్పాదక ఇంధన రంగంలో 28 ఫిబ్రవరి 2022 నాటికి 152 గిగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని సాధించినట్లు ఆయన చెప్పారు. ఇందులో అతిపెద్ద జలవిద్యుత్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మరో 72.61 గిగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులు వేర్వేరు దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. 21.11 గిగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులు టెండరు దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు.

గడచిన మూడేళ్ళ కాలంలో చూస్తే 2019-20లో 9,061 మెగావాట్లు, 2020-21లో 7866 మెగావాట్లు 2021-22 ఫిబ్రవరి నాటికి 10,786 మెగా వాట్ల స్థాపిత శక్తితో పునరుద్పాదక ఇంధన ప్రాజెక్టల ఏర్పాటు జరిగినట్లు మంత్రి వివరించారు. కోవిడ్ కారణంగా 2020-21లో ప్రాజెక్ట్ నిర్మాణ పనులలో జాప్యం జరిగిందని చెప్పారు.

దేశంలో పునరుద్పాదక ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టలలో అత్యధిక ప్రైవేట్ రంగ డెవలపర్స్ ద్వారా జరుగుతున్నట్లు చెప్పారు. 25 ఏళ్ళ పాటు టారిఫ్ నికరంగా ఉంటుందన్న హామీ కారణంగా జరిగే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల వలన ప్రైవేట్ రంగ పెట్టుబడిదారుల్లో ఆత్మవిశ్వాసం కలిగించినట్లు మంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 2015-16 నుంచి 2021 ఫిబ్రవరి వరకు పునరుద్పాదకయేతర విద్యుత్ రంగంలో 4,138 మెగా వాట్ల స్థాపిత సామర్థ్య అదనంగా వచ్చినట్లు మంత్రి వివరించారు.

# మహిళా క్షేమం-సంక్షేమం జగన్ ప్రభుత్వ నినాదం

- అబద్దాలు వల్లించడంలో తండ్రిని మించిన తనయుడు లోకేష్
- ఇప్పటికీ చంద్రబాబు సర్వీసులోనే ఉన్నట్లు వ్యవహరిస్తున్న ఏబి వెంకటేశ్వరరావు
- ఉక్రెయిన్ బాధిత విద్యార్థులకు భరోసానిచ్చిన సిఎం జగన్
- మహిళా ఎస్సై కృష్ణ పావని చొరవ ఆదర్శనీయం
- కాలుష్యంపై ప్రపంచ స్థాయి పోరాటం అవసరం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



అమరావతి/విశాఖపట్నం(విజయభాను న్యూస్) : రాష్ట్రంలో మహిళా క్షేమం, మహిళా సంక్షేమం అన్న నినాదంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. దిశ యాప్ ను రూపొందించి మహిళల భద్రతకు భరోసా కల్పించిందని అన్నారు. మహిళల భద్రత విషయంలో మరో అడుగు ముందుకేస్తూ నేర నిరోధం కోసం సమస్యాత్మక ప్రాంతాల్లో అతి త్వరలో 163 దిశ పెట్రోలింగ్ వాహనాలు, 18 దిశ మొబైల్ రెస్ట్ రూంలు అందుబాటులోకి తీసుకురానుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గడపకూ దిశ చేరాలి, ప్రతి మహిళా దిశ యాప్ వాడాలి, సమాచారం అందిన వెంటనే బాధితులకు సహాయం అందించాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. దిశ యాప్ కాల్స్, కేసుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. చిట్టి నాయుడు (లోకేష్) అబద్ధాలు వల్లించడంలో తండ్రి చంద్రబాబుని మించిపోయాడని మమత అసలు పెగాసెస్ పై మాట్లాడనే లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. పెగాసెస్ పై బెంగాల్ అసెంబ్లీలో మమత చేసిన వ్యాఖ్యలు జాతీయ మీడియాలో పతాక శీర్షికల్లో ప్రచురించడం జరిగిందని గుర్తుచేశారు. ఎల్లో మీడియాను నమ్ముకుని బావిలో కప్పలా బతకొద్దని, అప్పుడప్పుడు ఇంగ్లీష్ పేపర్లు కూడా చూడాలని సూచించారు సర్వీసు రూల్సు గాలికొదిలి అవకతవకలకు పాల్పడినందుకు చంద్రబాబు హయాంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావు సస్పెండయ్యాడని. కానీ సర్వీసులోనే కొనసాగుతున్నాడని పెగాసెస్ పై ఏమైనా చెప్పాలనుకుంటే చీఫ్ సెక్రటరీని కలిసి నివేదించడం పద్ధతని, ఇప్పటికీ చంద్రబాబు సర్వీసులోనే ఉన్నట్టు ఆయన తరఫున మీడియా ముందుకొచ్చి వివరణ ఇవ్వడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన రాష్ట్ర విద్యార్థులు సీఎం జగన్ ని కలిసి తమను రాష్ట్రానికి తీసుకురావడంలో విశేష కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసారని అన్నారు. ఈ మేరకు వారి చదువు కొనసాగించేందుకు అన్నివిధాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి విద్యార్థులకు హామీ ఇచ్చారని అన్నారు. చదువు కొనసాగింపునకు ప్రత్యామ్నాయ మార్గాలపై విద్యార్థులతో చర్చించడం జరిగిందని, సమస్యకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విధినిర్వహణలో ప్రకాశం జిల్లాకు చెందిన మహిళా ఎస్ఐ కృష్ణ పావని ప్రదర్శించిన మానవత్వం ప్రశంసనీయమని, ఆదర్శనీయమని కొనియాడారు. హాజీపురం అడవిలో పడిఉన్న గుర్తుతెలియని మృతదేహాన్ని మండుటెండలో మూడు కిలోమీటర్లు దూరం మోసుకెళ్లి పోస్టుమార్టం కోసం తరలించడం విధి నిర్వహణ పట్ల ఆమెకున్న నిబద్ధత, అంకితభావాన్ని చాటి చెబుతుందని అన్నారు. భారత రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకున్న ప్రవచనకర్త గరికపాటి నరసింహారావుకి ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఆధ్యాత్మిక సారాన్ని సామాజిక అంశాలతో మిళితం చేసి గరికపాటి చెప్పే ప్రవచనాలు అందరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. ఆస్ట్రేలియా-ఇండియా వర్చువల్ సమ్మిట్ ప్రారంభం ఒక గొప్ప విషయమని ఇరుదేశాల అభివృద్ధికి ఇది కీలకమని అన్నారు. ఆస్ట్రేలియా-ఇండియా స్ట్రాటజిక్ రీసెర్చ్ ఫండ్ (వ్యూహాత్మక పరిశోధన నిధి) కి 17.2 మిలియన్ డాలర్లకు, గ్రీన్ స్టీల్ భాగస్వామ్యం కేటాయింపు 35.7 మిలియన్ల డాలర్లకు విస్తరించాలని ఆస్ట్రేలియా నిర్ణయించిందని అన్నారు, అభివృద్ధి కార్యక్రమాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. కాలుష్యం, పొగమంచు ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రపంచ స్థాయిలో పోరాటం అవసరమని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిన వాయు నాణ్యత ప్రమాణాలను 2021 సంవత్సరంలో ప్రపంచంలో ఏ దేశమూ అందుకోలేకపోయిందని సర్వేలో వెల్లడయ్యిందని అన్నారు. దేశ రాజధాని న్యూ ఢిల్లీ ఇప్పటికీ ప్రపంచంలో అత్యంత కలుషితమైన రాజధాని నగరంగా కొనసాగుతుందని, అదే బాటలో దేశంలోని మరికొన్ని నగరాలు కూడా ఉన్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని హరించే ఈ కాలుష్య భూతాన్ని నివారించే చర్యలు చేపట్టాల్సిన అవసరం తీవ్రమైందని అన్నారు.

# నీటి వనరులను కాపాడి, భావితరాలకు అందించండి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం : నీటి వనరులను కాపాడి భావితరాలకు అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో "ప్రపంచ జల దినోత్సవం" సందర్భంగా ఎస్.ఆర్.యు. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించగా, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ముగుంపోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పర్యావరణ ప్రగతి 1992లో ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిందని, దీని ముఖ్య ఉద్దేశం కనిపించని భూ జలాలను కనిపించేలా చేయడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నీరు ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం అని, నీటి వనరులు అంతరించిపోకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిపైనా ఉందని తెలిపారు. అనవసర నీటి వినియోగాన్ని తగ్గించాలని, ప్రతి మూడు లీటర్లు నీరు బయటికి తీస్తే ఒక్క లీటర్ మాత్రమే భూమిలోకి ఇంకుతుందని, అడవులు పెంచాలని తద్వారా నీటి ఆవిరిని తగ్గించాలని, భూమి లోపల నీటి శాతాన్ని పెంచాలని తెలిపారు. మనం ఇంట్లో వాడే నీటిని సద్వినియోగం చేసుకొని అవసరం మేరకే ఉపయోగించాలని, మనం వాడే ట్యాపులు యొక్క లీకులను అరికట్టాలని సూచించారు. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని తద్వారా భూగర్భ జలాలను పెంచుకునేందుకు కొంతవరకు అవకాశం ఉంటుందని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలలో బోర్ల ద్వారా నీటిని తీయరాదని, మన శరీరంలో 70 నీటి శాతం ఉంటుందని అందులో ఒక్క శాతం తగ్గినా దాహం వేస్తుందని, ఐదు శాతం తగ్గితే వాంతులు, విరోచనాలు అవుతాయని తెలిపారు. భూతాపం పెరగకుండా అడవులు పెంపకం, పట్టణ ప్రాంతాలలో ప్రతి ఇంటి వద్ద మొక్కలు ఉండేటట్లు చూడాలని తెలిపారు.






ముగింపు సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవ మనుగడకు గాలితో పాటు నీరు ప్రధానమైనదని, నీటి నరులను కాపాడుకోవలసిన బాధ్యత మనఅందరి పైనా ఉందని, అడవుల పెంపకం, నీటి జలాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# కుల వృత్తుల వారికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయం

- నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- ముఖ్యఅతిథిగా హాజరైన నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : నాయీబ్రాహ్మణుల కులవృత్తి పనులు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్ సబ్సిడీ అమలు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన నాయీబ్రాహ్మణుల సంఘ సభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు సమక్షం లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఈ సంద్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత బీసీ కులాలంటే వెనుకబడిన కులాలు కాదు ఈ సమాజానికి బిసి కులాలు వెన్నుముక అని నిరూపించే విదంగా బీసీల సంక్షేమం కోసం బీసీల అభ్యున్నతి కోసం బీసీల్లో ఉన్న 136 కులాలని 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారందరికీ కూడా కార్పొరేషన్ చైర్మన్ తో పాటు బోర్డును నియమించి ఆయొక్క కులాలకి ప్రత్యేక నిధులు కేటాయించి ఆ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన బీసీ లందరని కూడా వృద్ధిలోకి తీసుకు వచ్చేవిదంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అధికారులు ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.

ముఖ్యంగా కుల వృత్తులు చేసుకునే బీసీ కులాలు వారు ఎవరైతే ఉన్నారో మత్స్యకారులు గాని, పద్మ శాలీలు గాని,శెట్టిబలిజ గీత కార్మికులు గాని,రజకులు గాని,నాయి బ్రాహ్మణులు గాని,చేతి వృత్తులు చేసుకునే వారందరూ కూడా వారు సంప్రదాయ వృత్తులను చేసుకునే వారు జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకునే విదంగా ఈరోజు ప్రభుత్వం అన్నివిధాల చర్యలు తీసుకోవడం జరిగిందని బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆయా కులాలు వారికి పెద్దఎత్తున లబ్ధిచేకూరే విదంగా కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. నాయి బ్రాహ్మణులకు సంబంధించి నాయీబ్రాహ్మణులు ఎవరైతే హెయిర్ కటింగ్ షాప్ లు నడుపుకునే వారున్నారో వారందరికీ సొంత షాపులలో ఉన్న లేదా అద్ది షాపులలో ఉన్నా సరే వారికి కరెంట్ బిల్ 150యూనిట్లు వరకు ఉచితంగా ఇచ్చే విదంగా ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని ఇది చాలా శుభపరిణామమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ మోహన్ రెడ్డికి పెద్దలు రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి కి,రాష్ట్ర మంత్రి వర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి కి నాయీబ్రాహ్మణులు తరుపున వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున మీమందరం కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్ , కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాకలపాటి అప్పల నరసింహరాజు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నూకరాజు, పెంటారావు, నరవ పైడిరాజు, కె. వెంకటరావు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన క్రీడాకారిణి షేక్ సాదియా అల్మస్



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ విన్నర్ షేక్ సాదియా అల్మస్ కలిశారు. షేక్ సాదియా అల్మస్ గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి. టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో 2021 డిసెంబర్‌లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఆమె 3 స్వర్ణ పతకాలు, 1 రజత పతకం సాధించారు. షేక్ సాదియాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని సీఎం జగన్ ప్రకటించారు. అదే విధంగా మంగళగిరిలో పవర్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక, క్రీడాశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, షేక్ సాదియా తండ్రి సంధాని, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీలో ఒక ఆయుర్వేదిక్, మూడు హోమియో ఆయుష్ విద్యా సంస్థలు



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు ఒక ఆయుర్వేదిక్, మూడు హోమియో ఆయుష్ విద్యా సంస్థలు ఉన్నట్లు కేంద్ర ఆయుష్ మంత్రి శర్బానంద్ సోనోవాల్ తెలిపారు. రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ప్రజారోగ్యం అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని చెప్పారు. ఆయుష్ విద్యాసంస్థల స్థాపన ఆయా రాష్ట్రల పరిధిలోకి వస్తుందని అన్నారు. అయితే కేంద్ర ప్రాయోజిత పథకం అయిన జాతీయ ఆయుష్ మిషన్ కింద కొత్తగా ఏర్పాటు చేసే ఆయుష్ కాలేజీలకు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి చెప్పారు. జాతీయ ఆయుష్ మిషన్ కింద విశాఖపట్నంలోని ప్రభుత్వ నేచురోపతి, యోగా మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం 2016-17లో 3 కోట్ల 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.

# 3 రాజధానులు మా విధానం.. సమయం చూసి బిల్లు పెడతాం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 3 రాజధానుల వివాదం ఇంకా చల్లారలేదు. సందర్భం వచ్చినప్పుడల్లా మంత్రులు దీనిపై స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాజధానుల అంశంపై స్పందించారు. “3 రాజధానులు అనేది మా పార్టీ, ప్రభుత్వ విధానం. ఇదే మా విధానమని మొదట్నుంచీ చెబుతున్నాం. రాష్ట్రసమగ్రాభివృద్ధే మా లక్ష్యం. ఇప్పటికీ వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం. సమయం చూసుకుని అసెంబ్లీలో బిల్లు పెడతాం. స్మార్ట్ సిటీ మిషన్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన వారికి ఇంకా పెద్ద పదవి ఇస్తామేమో” అని బొత్స వ్యాఖ్యానించారు.

# ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్ ) : కలెక్టరు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. మల్లిఖార్జున ప్రజా రవాణాశాఖ (పి.టి.డి) యస్సి, ఎస్టీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ విజయనగరం జోన్ అధ్యక్షులు బి.జోసఫ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్. నారాయణ, విశాఖ జిల్లా రీజియన్ సెక్రెటరీ యల్లపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణపై గీతం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ర్యాలీ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్ ):

ప్రపంచ జలవనరుల దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యలో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) వలంటీర్లు మంగళవారం నీటి సంరక్షణపై అవగాహన ర్యాలీని చేపట్టారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క నీటి బొట్టుని ఒడిసి పెడదాం, భవిష్యత్తు తరాల గొంతు తడుపుదాం అని ప్రతిజ్ఞ చేసారు. సుమారు 100 మంది విద్యార్థులు మరియు వలంటీర్లు పాల్గొని గీతం విశ్వవిద్యాలయం ఆవరణంలో నీటి సంరక్షణపై కరపత్రాలను పంచుతూ నీరే జీవనాధారము అని గొంతెత్తి నినదిస్తూ ర్యాలీని నిర్వహించారు.

కార్యక్రమంలో గీతం సెంటర్ ఫర్ క్లైమేట్ ఛేంజ్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.సురేష్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# జిందాల్ ప్రతినిధులతో జివిఎంసి కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం, (విజయభాను న్యూస్ ) : చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తిని వినియోగం లోనికి తీసుకు రావడం జరిగిందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. మంగళవారం జిందాల్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాపులుప్పదలోని జిందాల్ కంపెనీ ఆధ్వర్యంలో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంబించి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. జివిఎంసి నుండి రోజుకు 940 టన్నుల చెత్తను కాపులుప్పడలోని జిందాల్ ప్లాంటు కు తరలిస్తుండగా, ప్రస్తుతం ఒక బాయిలర్ నుండి 9.90 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మరో బాయిలర్ కూడా వినియోగం త్వరలో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. మొత్తం ప్లాంట్ వినియోగంలోనికి తీసుకొని వస్తే 15 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని, దీనికి గాను 1200 టన్నుల చెత్త అవసరం అవుతుండగా మన నగరపాలక సంస్థ నుండి రోజుకి 940 టన్నులు, శ్రీకాకుళం, విజయనగరం, నెల్లిమర్ల మున్సిపాలిటీల నుండి 260 టన్నుల చెత్తను తరలించుటకు ప్రణాళికలు సిద్ధం చేయబడినవని తెలిపారు. జిందాల్ ప్రతినిదులలతో ఏర్పాటు చేసుకున్న ఒప్పందం ప్రకారం అతి త్వరలో 15 మెగా వాట్స్ విద్యుత్ ని వినియోగించుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ సమీక్షలో జిందాల్ అర్బన్ ప్రతినిధులు, చారి, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంపై దుండగుల దాడి..



కర్నూలు : కర్నూలు జనసేన కార్యాలయంపై దండుగులు దాడికి పాల్పడ్డారు. ఫర్నీచర్ బయటపడేసి కార్యాలయానికి తాళం వేశారు. ఉదయాన్నే కార్యాలయానికి వచ్చిన 15 నుంచి 20 మంది వ్యక్తులు.. అక్కడ పనిచేసే వారిపై భౌతిక దాడికి దిగారని జనసేన నేతలు చెప్పారు. కార్యాలయంపై దాడి చేసిన వారిని శిక్షించాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగుల ఫొటోలు, ఇతర ఆధారాలను సమర్పించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com